GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 211 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 22-01-2025 | పేజీలు : 3

## అమరావతిలో సీఐఐ కేంద్రం

### సిఎం చంద్రబాబు

**టీ మీడియా, జనవరి 21, అమరావతి:**



టాటా సంస్థతో కలిసి అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు కోసం ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో సీఐఐ కేంద్రం ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా సీఐఐ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. శిక్షణ, సలహా సేవలతో పరిశ్రమల్లో పోటీతత్వం నెలకొల్పుతామన్నారు. భారత్ 2047 విజన్ మేరకు ముందుకు సాగుతామన్నారు.

## అమెరికాలో పుట్టిన పిల్లలకు...

# పౌరసత్వం రద్దు

### భారతీయులపై ప్రభావం



**టి మీడియా, జనవరి 21, ఢిల్లీ :**

డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష హోదాలో వైట్ హౌస్‌లోకి అడుగుపెట్టిన తొలిరోజే పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది జన్మతః పౌరసత్వంపై వేటు. దాదాపు 100 ఏళ్లగా అనుసరిస్తున్న విధానానికి స్వస్తి పలికింది. ఈ నిర్ణయం ప్రభావం అమెరికాలో ఉంటున్న ఎంతోమంది భారతీయులపై పడనుంది. అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారితో పాటు విద్యార్థుల, టూరిస్టు, తాత్కాలిక వర్క్ వీసాలపై దేశంలో ఉంటున్న వారికి జన్మించే పిల్లలకు ఇక అమెరికా పౌరసత్వం లభించదు. ఈ తరహా పౌరసత్వం ప్రపంచంలో ఏ దేశం కూడా ఇవ్వడం లేదని, తాము కూడా ఇచ్చేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. తల్లిదండ్రుల్లో కనీసం ఒకరికైనా అమెరికా పౌరసత్వం, శాశ్వత నివాసం, గ్రీన్ కార్డ్, అమెరికా మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదైనా ఒక గుర్తింపు ఉంటేనే వారి పిల్లలకు జన్మతః దేశ పౌరసత్వం ఇస్తామని తేల్చి చెప్పారు. ఈమేరకు నిబంధనలతో 'ప్రొటెక్టింగ్ ది మీనింగ్ అండ్ వ్యాల్యూ ఆఫ్ అమెరికన్ సిటిజెన్‌షిప్' శీర్షికన సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ట్రంప్ జారీ చేశారు. అయితే అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది.

### చట్టబద్ధంగా అమలు అసాధ్యం

ఈ ఆర్డర్ 30 రోజుల తర్వాతి నుంచి అమల్లోకి రానుంది. మీరు జారీ చేసిన ఆర్డర్‌ను కోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించే ఛాన్స్ ఉందా ?" అని ఒక విలేకరు ట్రంప్?ను ప్రశ్నించారు. అలా జరగొచ్చు. అయితే మా దగ్గర మంచి ఆధారాలు ఉన్నాయి. అమెరికా ప్రజలు కొన్ని దశాబ్దాలుగా దీన్ని చేయాలని కోరుతున్నారు. అందుకే ఈ ఆర్డర్ జారీ చేశాం' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. మరోవైపు ఈ ఆర్డర్ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ కారణంగా ఈ ఉత్తర్వును చట్టబద్ధంగా అమలు చేయడం సాధ్యం కాదని వాదిస్తున్నారు.

### అమెరికాలోని భారతీయులపై ప్రభావం

2024 నాటికి అమెరికాలో దాదాపు 54 లక్షల మంది భారతీయులు ఉన్నారు. వీరు ఆ దేశ జనాభాలో 1.47 శాతానికి సమానం. అమెరికా జనాభాలో 34 శాతం మంది వలసదారులే. వీరు జనాభాలో దాదాపు మూడింట రెండు వంతుల మందికి సమానం. అమెరికా ప్రభుత్వం విదేశీ వలసదారుల విషయంలో ఏదైనా విధానపరమైన వివాదాస్పద నిర్ణయం తీసుకుంటే, దాని ప్రభావంతో దేశంలోని 34 శాతం మందిపై ప్రతికూలంగా పడుతుంది. అందుకే అమెరికా రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉండి, విదేశీ వలసదారులను ఇబ్బందిపెట్టేలా ఉన్న ఆదేశాలను అక్కడి న్యాయస్థానాలు వ్యతిరేకించే అవకాశం ఉంటుంది.

## దావోస్‌లో...

# తెలంగాణ పెవిలియన్

### ప్రారంభించిన సీఎం రేవంత్ బృందం

### కేంద్ర మంత్రులుతో భేటీ




**టి మీడియా, జనవరి 21, హైదరాబాద్ బ్యూరో:**

ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం) శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ రెడ్డి బృందం సమావేశమైంది. తెలంగాణకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ అవ్వనున్నారు.జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి రాష్ట్ర నాయకులు : మరోవైపు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా 10 మంది మంత్రులు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి, గిడుగు రుద్రరాజులు కూడా ఇవాళ కర్ణాటక రాష్ట్రం బెలగావి వెళ్లారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, రాజీనామాకు డిమాండ్ చేస్తూ గత నెల 27వ తేదీన బెల్గాంలో నిర్వహించాల్సిన జై బాపు, జైభీం, జై సంవిధాన్ ర్యాలీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మిక మృతితో వాయిదా పడింది.ఆ ర్యాలీని ఈ నెల 21వ తేదీన నిర్వహించాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఆ ర్యాలీలో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి అందుబాటులో ఉన్న మంత్రులంతా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లుగా పీసీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ర్యాలీలో పాల్గోనున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు : భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజనర్సింహా, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజులులు ప్రత్యేక విమానంలో వెళ్లినట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి. బేగంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లిన వీరు బెల్గాంలో నిర్వహించనున్న జై బాపు, జైభీం, జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

# నిర్మాత దిల్‌రాజు ఇంటిపై ఐటీ రైడ్స్

### కొనసాగుతున్న సోదాలు

### మైత్రి మూవీస్ ఆఫీస్‌లోనూ ఐటీ సోదాలు

**టీ మీడియా, జనవరి 21, హైదరాబాద్ :**

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు కార్యాలయాలు, నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ తెల్లవారుజాము నుంచి తనిఖీలు కొనసాగుతున్నట్లు ఐటీ (ఆదాయపు పన్ను శాఖ) వర్గాలు వెల్లడించాయి. మరోవైపు మైత్రీ మూవీస్? కార్యాలయంతో పాటు, పుష్ప-2 చిత్ర నిర్మాత నవీన్ యెర్నేని నివాసంలో కూడా ఆదాయపు పన్ను శాఖ అధికారులు



మిగతా 3లో..

## ఛత్తీస్‌గఢ్‌లో...

# భారీ ఎన్‌కౌంటర్

### 20 మంది మావోయిస్టులు హతం





**టి మీడియా, జనవరి 21,రాయ్‌పుర్:**

ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దులోని జరిగిన భారీ ఎన్?కౌంటర్?లో అనేక మంది మావోయిస్టులు మంగళవారం హతమయ్యారు. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 20కి చేరిందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 19మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పుర్ జోన్ ఐజీ అమ్రేశ్ మిశ్ర వెల్లడించారు.మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా జనవరి 19 రాత్రి ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డ్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , ఛత్తీస్‌గఢ్ కోబ్రా , ఒడిశా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, భద్రతా సిబ్బంది ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మరణించగా, ఒక కోబ్రా జవాన్ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో ఆయనను రాయ్‌పుర్‌కు తరలించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్ద మొత్తంలో తుపాకులు, మందుగుండు సామగ్రి, ఐ ఇ డి లు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు మంగళవారం ఉదయం కూడా కాల్పులు కొనసాగగా, అనేక మంది నక్సల్స్ హతమయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### పెద్ద ఎత్తున సామగ్రి స్వాధీనం

ఇప్పటివరకు 20 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని గరియాబాద్ ఎస్?పీ నిఖిల్ రఖేచా తెలిపారు. అందులో కోటి రూపాయల రివార్డు ఉన్న నక్సలైట్ కేంద్ర కమిటీ సభ్యుడు జయరామ్ అలియాస్ చలపతి మృతదేహం కూడా ఉందని చెప్పారు. ఎస్ ఎల్ ఆర్ వంటి ఆటోమేటిక్ ఆయుధాలు సహా పెద్ద మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.



## శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నిర్వాకం

### ఫీజు కట్టలేదని అర్ధరాత్రి విద్యార్థి గెంటివేత

**టి మీడియా, జనవరి 21,కంకిపాడు:**

ఫీజులపై ఉన్న ధ్యాస విద్యార్థుల భవితవ్యం లేదనే విషయం మరోమారు నిరూపించుకుంది శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ. తాజాగా ఓ విద్యార్థి సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి కాలేజీలో చేరేందుకు తండ్రితోపాటు వస్తే.. ఫీజు చెల్లించలేదని నిర్ధాక్షిణ్యంగా

మిగతా 3లో..

## 31న జాయింట్ పార్లమెంటరీ కమిటీ భేటీ

### ఒక దేశం ఒకే ఎన్నిక' బిల్లుపై మొదటి సమావేశం




**టీ మీడియా, జనవరి 21, న్యూఢిల్లీ:**

జమిలి ఎన్నికలపై రూపొందిన రెండు బిల్లుల పరిశీలనకు 39 మంది ఎంపీలతో ఏర్పాటైన 'జాయింట్ పార్లమెంటరీ కమిటీ' మరోసారి సమావేశం కానుంది. జనవరి 31న మధ్యాహ్నం 3 గంటలకు న్యూఢిల్లీలోని పార్లమెంట్ అనుబంధ భవనంలోని ప్రధాన కమిటీ గదిలో సమావేశం జరగనుంది. జనవరి 8న నిర్వహించిన తొలి సమావేశంలో భిన్నస్వరాలు వినిపించాయి. ఒక దేశం ఒకే ఎన్నిక' బిల్లుపై మొదటి సమావేశం జనవరి 8న జరిగింది. ప్రతిపాదిత చట్టంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర చర్చ జరిగింది. న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ ప్రతినిధులు కమిటీ ముందు వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. బిల్లు చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ దాని ముసాయిదాను ప్రభావితం చేసిన 1950ల నుండి సంస్కరణలను హైలైట్ చేశారు. ఎన్నికల సంబంధిత ఖర్చులను తగ్గించడం, పాలన స్థిరత్వాన్ని నిర్ధారించడంపై ఈ ప్రదర్శన దృష్టి సారించింది. అయితే, ఈ బిల్లుని ఎన్డీయే కూటమి సభ్యులు ఈ విధానాన్ని సమర్థించగా విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. జమిలి బిల్లు దేశానికి ప్రయోజనకరమని సమర్థించేందుకు బీజేపీ సభ్యులు ప్రయత్నించారు. బీజేపీ ఎంపీ, జేపీసీ ఛైర్మన్ పి.పి.చౌధరి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో న్యాయశాఖ అధికారులు- చట్ట నిబంధనలను వివరించారు. వివిధ ప్రతిపాదనల్లోని హేతుబద్ధతను ఎంపీలు ప్రశ్నించారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, సమాఖ్యతత్వానికి జమిలి ఎన్నికలు విరుద్ధమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయబోతున్నారని విపక్ష ఎంపీలు మండిపడ్డారు. ఒకేసారి ఎన్నికలన్నీ నిర్వహించడం వల్ల వ్యయం తగ్గిందని చెప్పడానికి ఏమైనా నిర్దిష్ట అంచనాలున్నాయా అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ సహా పలువురు సభ్యులు ప్రశ్నించారు.



## కేంద్ర బడ్జెట్ 2025తో

# 85 వేల ఉద్యోగాలు

### కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి

**టీ మీడియా, జనవరి 21, న్యూఢిల్లీ:**


మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు.

ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది.సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది.

బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

# మేం తప్పు చేశాం సారూ

- ఏ పథకం రాకుండా చేశారు ..?
- మూత పడినన వెబ్‌సైట్



**టి మీడియా, జనవరి 21,హైదరాబాద్ బ్యూరో:**
ప్రజాపాలనలో అభయహస్తం పేరు కింద ఆరు గ్యారెంటీల అమలులో తెలంగాణ ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణను చేపట్టింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు అంటే దాదాపు 10 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన సభల్లో ప్రజలు భారీగా దరఖాస్తులు సమర్పించగా అధికారులు వారికి తిరిగి దరఖాస్తుకు సంబంధించిన రసీదులిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల దరఖాస్తులను కంప్యూటరీకరణ చేశారు. అప్లికేషన్లను ఆన్‌లైన్ చేసే క్రమంలో చాలావరకు రేషన్‌కార్డు, గ్యాస్, ఆధార్ కార్డు నంబర్లు తప్పుగా నమోదయ్యాయి. వాటి మళ్లీ ఒకసారి పరిశీలించడానికి గతంలో మున్సిపాలిటీలు, కలెక్టరేట్, ఎంపీడీవో కార్యాలయాల్లో సవరణలు చేశారు.

**మూసివేసిన వెబ్‌సైట్**

ప్రస్తుతం అభయహస్తంకు సంబంధించిన సైట్ మూసివేసి(ఎడిట్) ఆప్షన్ కూడా లేకుండా చేయడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో ఆరు గ్యారెంటీల్లో కనీసం విద్యుత్తు జీరో బిల్లు, రాయితీపై వచ్చే గ్యాస్ సైతం పొందలేకపోతున్నారు. తమ తప్పిదం లేదని, సాంకేతిక కారణాలతో ఎంట్రీలు సక్రమంగా జరగడం లేవని అధికారులు చెబుతున్నారు.ఏడాది కిందట ప్రజాపాలనలో అభయహస్తం ద్వారా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్నాం. జీరో విద్యుత్తు బిల్లు, వంట గ్యాస్ సబ్సిడీ రాకపోవడంతో గ్రామపంచాయతీకి వెళ్లాం. అక్కడి అధికారి ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. తీరా అక్కడికి వెళ్లి చూస్తే మీ దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారంటీలను అధికారుల తప్పిదాలతో మేము పొందలేకపోతున్నాం" – ఎలగందుల సత్యలక్ష్మి, బాధితురాలు

**నాలుగు సార్లు అని చెప్పి, ఒకసారి మాత్రమే**

రాష్ట్రంలో పలు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం పంపిన జాబితా ప్రకారం ఈనెల జనవరి 16న చేపట్టిన సర్వే పూర్తికావొస్తుండడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏడాదిగా తిరిగినా ఫలితం లేదని, తమ పరిస్థితి ఏంటని దరఖాస్తుదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా నాలుగుసార్లు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా, కేవలం ఒకేసారి మాత్రమే దరఖాస్తులను స్వీకరించారు. అప్పట్లో నమోదు చేసుకున్న కొంతమంది అర్హులకు పలు గ్యారంటీలు అందక నష్టపోతున్నారు.ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులైనవారు ఈనెల 21న నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పిస్తున్నామని రెవెన్యూ రెవెన్యూ అధికారులు తెలిపారు. దాదాపు అర్హులందరికీ గృహజ్యోతి, జీరోబిల్లు, గ్యాస్ రాయితీ అందుతున్నాయని, రానివారు గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. దరఖాస్తుదారులకు తిరిగి వారికి సంబంధించిన రసీదు ఇస్తామన్నారు.

## డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు

- ముగ్గురు నిందితుల పట్టివేత




**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
ఏ కష్టం లేకుండా సులువైన పద్ధతిలో డబ్బు సంపాయించాలనే దురాశతో ఆన్లైన్ పద్ధతిలో ధని లోన్ ఆప్ ద్వారా అమాయకులను నిలువు దోపిడీకి గురి చేశారు. లోన్ మంజూరి అయ్యిందని లేదా లోన్ కావాలంటే ఇస్తామని నమ్మించి ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో అమాయకుల నుండి నాలుగు కోట్ల మేరా వసూలు చేసి మోసగించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో వనపర్తి సైబర్ క్రైం డిఎస్పీ,ఎన్.బీ, రత్నం, వనపర్తి సీఐ, క్రిష్ణ తెలిపిన ప్రకారం వివరాలు ..పాలికేపాడు గ్రామం, గోపాలపేట మండలం, వనపర్తి జిల్లా చెందిన, కావలి శివుడు శి సొంత బావమరిది పాలికేపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ ఫోన్ చేసి లోన్ పొందేందుకు అర్హత సాధించినారు డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ , ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుంది అని చెప్పినారు. నిజమేనని నమ్మి, విడతాల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు ఫోన్ పే ద్వారా మొత్తం: 32,135/- రూపాయలు పంపించినాడు. అయినా గాని నిందితులు ఇంకా డబ్బులు పంపమని అడుగుచుండగా ఫిర్యాది కి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా, వారు గుర్తు తెలియని సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియజేయాగా నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, శ్రీమతి. శిఖా గోయల్, డిజిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ గిరిధర్, ఐపీఎస్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ, ఎన్ బి. రత్నం , ఎస్సై రవి ప్రకాష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య , గోపాలపేట ఎస్సై,నరేష్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి తేదీ సోమవారం 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి, (03) ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది. వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో అందాజ 10000-12000 వేల మందికి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు కానీ, దాదాపు 1000 మందిని మోసగించి, అందరూ కలసి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు (?4,00,00,000/-) కాజేసినారు. మిగితా నిందితుల కోసం వనపర్తి ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినారు. మిగిత నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- గ్రామ సభలో పాల్గొన్న కలెక్టర్



**టీ మీడియా, జనవరి 21 ,దేవరకద్ర :**
దేవరకద్ర మండల కేంద్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి,మూసా పేట మండలం చక్రాపూర్ గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను,సాగు యోగ్యం కాని భూములను గుర్తించినట్లు తెలిపారు. జాబితా ను లక్ష్మీపల్లి గ్రామ సభలో చదివి వినిపించారు.ఇటువంటి జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని,అభ్యంతరాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు జాబితా లో లేని వారు ఆందోళన చెందవద్దని,గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.దరఖాస్తులు పరిశీలించి ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులు అందరికీ పథకాలు వర్తింప చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.మూసా పేట మండలం చక్రాపూర్ గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీల జాబితా చదివి వినిపించారు గ్రామస్తులు కొందరు ఇండ్లు ఉన్న వారి పేర్లు వచ్చాయని తెలుపగా గ్రామ సభలో అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించడం జరుగుతుందని అన్నారుగ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ గ్రామ సభలలో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య,మూసా పేట తహసిల్దార్ రాజు, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

**టీ మీడియా, జనవరి 21, దేవరకద్ర :**
దేవరకద్ర మండల కేంద్రంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచితంగా ఫ్లై ఓవర్ నిర్మించడం వల్ల దేవరకద్ర పట్టణం రెండుగా చీలిపోయిందని, వ్యాపారాలు కుంటుపడ్డయన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అండర్ పాస్ నిర్మించాలని రైల్వే జిఎం ని కలవడం జరిగిందని, తమ విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు సర్వే చేసి అండర్ పాస్ నిర్మాణం సాధ్యం కాదని సబ్వే నిర్మిస్తామని తెలియజేస్తూ తనకు లేఖ రాశారని తెలిపారు, త్వరలో దేవరకద్ర పట్టణంలో సబ్వే నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ని, జిల్లా జడ్జి ని కలవడం జరిగిందని, నియోజకవర్గంలో కోర్ట్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించడం జరిగిందని వారం లేదా పది రోజుల్లో కోర్టు దేవరకద్ర కు రాబోతుందని ఎమ్మెల్యే తెలియజేశారు, గత పదేళ్ళ పాలన లో బిఆర్ఎస్ నాయకులు డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తామని మోసం చేశారని కానీ తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఇంటర్ కళాశాలలో తరగతులు నడుపుతున్నామని, డిగ్రీ కాలేజ్ నూతన భవన నిర్మాణం కోసం ఆర్టీసీ బస్టాండ్ పక్క స్థలంలో నూతన డిగ్రీ కళాశాల భవనాన్ని నిర్మిస్తామని త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేయబోతున్నారని తెలియజేశారు.

## సీఎం సహాయనిది చెక్కులను అందచేసిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**



హైదరాబాద్ లో చార్మినార్ కు చెందిన మహమ్మద్ హైదర్, సికింద్రాబాద్ కి చెందిన డి. మల్లేశం, నల్గొండ కి చెందిన శ్రీనివాస్ లకు సీఎం సహాయనిది చెక్కులను అందచేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు చిన్నారెడ్డికి చెక్కులు అందచేసిన సందర్భంగా ధన్యవాదములు తెలియ చేయడం జరిగింది.

## పాస్ పోర్ట్ కార్యాలయంఏర్పాటువిధంగా కృషి


**టీ మీడియా,జనవరి 21,గోదావరిఖని :**



పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహురు స్టేడియంకు మార్నింగ్ వాక్ విచ్చేసిన సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,ఎంపి.వంశీ ని కలిసి పలు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారని వారు తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు...గోదావరిఖని ప్రాంతంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం(ఆర్పిఓ)ఏర్పాటుచేయాలన్నారు.ఎంతోమంది ఉన్నత విద్యానభ్యసించనీకి మరియు ఉద్యోగ-ఉపాధి అవకాశాలకు అలాగే వ్యాపార రీత్య ఇతర దేశాలతో పాటు,గల్ఫ్ దేశాలకు వెళ్తుంటారని, అయితే పాస్ పోర్ట్ కొరకు హైద్రాబాద్,కరింనగర్, నిజమాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళవల్సి వస్తుందన్నారు.అలాగే విద్యార్థిని, విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దే దేవాలయం జవహర్ నవోదయ విద్యాలయం (జె ఎన్ వి)రామగుండంపారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని మా వంతుగా అనేక ఏళ్ల నుండి పోరాడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లారు.అదే విధంగా అసంఘటిత కార్మికుల సౌకర్యార్థం కొరకు ఖనిలో ఇఎస్ఐ హాస్పిటల్ కు నిధులు మంజూరైన గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణం పనులు చేయక పోవడంతో జాప్యం జరుగుతుందని, కావున మీరైనా ఇఎస్ఐ అస్పత్రి నిర్మాణం పనులు వెంటనే మొదలయ్యే విధంగా ఇఎస్ఐ కి సంబందించిన రీజినల్ అధికారులతో మాట్లాడి అస్పత్రి పనులు జరిగే విదంగా చర్యలు తీసుకువాలని.రామగుండం ఎరువుల కర్మాగారం ఆర్ఎఫ్సిఎల్ ) లో 80%, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరామని తెలిపారు.అహర్నిశలు కష్టపడి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశానికి వెలుగులనిచ్చే సింగరేణి కార్మికుల పనిచేస్తుంటే వారి నుండి ఐటి మినహాయించాలని మరియు రిటైర్డ్ సింగరేణి కార్మికుల పేన్షన్ పెంపుదల కోసం పార్లమెంట్ లో ప్రశ్నించి పోరాడాలని పెద్దపల్లి ఎంపి.వంశీ కి మార్నింగ్ వాక్ లో కలిసి పై విషయాలతో పాటు ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పట్ల వారికి వివరించడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించరని మద్దెల దినేష్ పేర్కొన్నారు.

## ఒకటవ వార్డు ప్రజా పాలన-వార్డు సభ

**టీ మీడియా, జనవరి, 21 ,దుండిగల్ :**



మున్సిపాలిటీ గాగిలాపూర్ ఒకటవ వార్డులో ప్రజా పాలన వార్డు సభ నిర్వహించారు ఈ వార్డు సభలో కమిషనర్ కే సత్యనారాయణ రావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల జాబిత - ప్రదర్శన మరియు ప్రజాపాలన యందు దరఖాస్తు చేయనివారి నుండి దరఖాస్తులు స్వీకరించబడును అన్నారు ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంధాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ పథకాలపై అపోహాలు వద్దు అర్హులందరికీ లబ్ధి చేరుస్తామన్నారు ఈ సమావేశంలో ఆయనతోపాటు ఒకటో వార్డు కౌన్సిలర్ కుంటి అరుణ నాగరాజు మరియు ఆర్ వో ప్రభాకర్, మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్స్ రవీందర్ రెడ్డి,రవీందర్ నందేవ్ నాగరాజు,బిల్ కలెక్టర్స్ బిక్షపతి,సుజాత,ఎల్లయ్య జవాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి, బాబు,శ్రీను ఎండి నయీమ్ పాష తదితరులు పాల్గొన్నారు



## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

**టీ మీడియా ,జనవరి 21, చిన్నచింతకుంట:**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం లాల్ కోట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు లాల్ కోట గ్రామంలో కోటి 65 లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు, 26 రిపబ్లిక్ డే నాడు ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని తెలియజేశారు, వరి ధాన్యం కోతలు మొదలు కాకముందే రైతుల సౌకర్యార్థం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 500 బోనస్ ను సైతం రెండు రోజుల్లో రైతుల అకౌంట్లలలో వేయడం జరిగిందని గుర్తు చేశారు.జరిగిందని, కురుమూర్తి దేవస్థానం వద్ద 110 కోట్లతో ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..


- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**టి మీడియా,జనవరి21, పెద్దపల్లి బ్యూరో :**
అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిఅధోగతిపాలుచేసినఆపార్టీఅగ్రనాయకత్వంఆత్మపరిశీలనచేసుకోకుండాఆందోళనలుచేయడంచూసిప్రజలునవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దాన్నాయక దామోదర్ రావు , చిలుక సతీష్, జాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి రమేష్, పన్నాల రాములు, సంపత్ రావు, సందీప్, రాజు, రాజీ రెడ్డి, ,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగాలం కష్టం అగ్గిపాలు

**టి మీడియా, జనవరి 21,బుచ్చయ్యపేట (అనకాపల్లి జిల్లా) :**



ఆరుగాలం కష్టం అగ్గిపాలయ్యింది. వరి పంటను కోసి కుప్పలుగా పెట్టి నూర్పిడి యంత్రంతో వరి కుప్పలను నూర్చేందుకు వరి గడ్డిని ట్రాక్టర్ పై కడుతుండగా%౯% నిప్పురాజుకొని ట్రాక్టరుతోపాటు వరిగడ్డి కూడా పూర్తిగా దగ్ధమయ్యింది. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం బుచ్చయ్యపేట మండలంలో జరిగింది. పి.భీమవరం గ్రామ పరిధి వాకోడు చెర్వు పొలాల్లో ఈరోజు మధ్యాహ్నం గడ్డితోపాటు ట్రాక్టర్ కాలిపోయింది. నేతవాణిపాలెం గ్రామానికి చెందిన వియ్యపు కొండలరావు కు చెందిన ట్రాక్టర్ దగ్ధమైంది. నేతవాని పాలెం కి చెందిన పలువురు రైతులు పి.భీమవరం పొలాల్లో వరి పంటను కోసి కుప్పలుగా పెట్టారు. ఈరోజు వరి నూర్పిడి యంత్రం ద్వారా వరి కుప్పలను నుర్చుతున్నారు. వరి గడ్డిని కొండలరావు కు చెందిన ట్రాక్టర్ పై కూలీలు ట్రాక్టర్ పై కడుతున్నారు. వరి నూర్పిడి యంత్రం నుండి అగ్గి రవ్వలు గడ్డి పై పడటంతో మంటలు చెలరేగాయి. దీంతో రైతులు ట్రాక్టర్ పై నుండి ఆందోళనతో కిందకు పరుగులు తీశారు. మంటలు అధికంగా వ్యాపించి ట్రాక్టర్ తోపాటు వరిగడ్డి కూడా పూర్తిగా కాలిపోయింది. మంటలు చెలరేగి ఇంజనుకు అంటుకున్నాయి. ట్రాక్టర్ ఇంజన్ కు చెందిన పెద్ద టైర్లు సైతం కాలిపోయాయి. ఆస్తి నష్టం ఆరు లక్షల రూపాయలకు పైగా ఉంటుందని డ్రైవర్ కొండలరావు వాపోయారు.

## స్థిరాస్తి దళారిపై చేయి చేసుకున్న ఎంపీ ఈటల

- ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపాటు



**టి మీడియా, జనవరి 21,మేడ్చల్ :**
బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఓ స్థిరాస్తి దళారిపై చేయి చేసుకున్నారు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. మున్సిపాలిటీలోని ఏకశిలానగర్‌లో మంగళవారం ఎంపీ ఈటల పర్యటించారు. బాధితుల ఫిర్యాదుతో స్థిరాస్తి దళారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన ఈ క్రమంలో అతనిపై చేయిచేసుకున్నారు. ఇంటి స్థలాల యజమానులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదలు కొనుక్కున్న స్థలాలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. కొందరు అధికారులు బ్రోకర్లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. పేదలు కొనుక్కున్న భూముల సమస్యలపై కలెక్టర్, సీపీతో మాట్లాడారని తెలిపారు. కొందరు దొంగ పత్రాలు సృష్టించి పేదల భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. బ్రోకర్లకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళారులతో పోలీసులు, అధికారులు కుమ్మక్కవుతున్నారన్నారు. ప్రభుత్వం కూల్చివేతలే తప్ప, ప్రజల కన్నీళ్లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, పోలీసులు, రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసి, పేదలు కట్టుకునే ఇళ్లపై దౌర్జన్యం చేస్తున్నారు. నా దగ్గరికి ఏకాశిలానగర్ కాలనీవాసులు వచ్చారు. 1985లో ఇక్కడ తక్కువ ధరలకు భూములు వచ్చాయి. అప్పుడు కొనుక్కున్నారు వీళ్లంతా. కొన్నవారిలో పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. అప్పట్లో ఇక్కడా ఎవరూ లేదు, భద్రతా పరంగా ఇబ్బందులు వస్తాయని ఇళ్లు కట్టుకోలేదు. ఇప్పుడు ఇళ్లు కట్టుకుందాం అంటే అందుకు అనుమతులు ఇవ్వడం లేదు.

## గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే


**టీ మీడియా ,జనవరి 21, మక్తల్ :**



మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డునెంబర్ 1, మక్తల్ మండలం కర్ని గ్రామంలో గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తామని అన్నారు.జరిగే గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డులు, రైతు భరోసా కు సంబంధించినటువంటి లబ్దిదారుల జాబితాలను ప్రకటించారు. ఈ జాబితాలో పేర్లు రానీ లబ్ధిదారులు ఎవరైనా ఉంటే, గ్రామ సభలో వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామ సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రంలో ఉండే ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## బిజెపి ఎంపీపై దుండిగల్లో ఫిర్యాదు

**టి మిడియా, జనవరి 21, మేడ్చల్:**



ఎంపీ అరవింద్ కుమార్ ఆర్మీ పేరిట మార్ఫింగ్ చేసిన బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫొటోలను ' ఎక్స్'వేదికగా ఎంపీ అరవింద్ షేర్ చేశారు. ఆయన చేసిన ట్వీట్పై బిఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు, మల్కాజిగిరి జిల్లా జాగృతి కన్వీనర్ మనోజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎంపీ పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా,జనవరి 21,గోదావరిఖని :**



రామగుండం కార్పొరేషన్ 28 డివిజన్ వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహనికి విఎచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తన ఫౌండేషన్ ద్వారా యువతి వివాహానికి 20,000/-రూపాయలను, కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను, జాహిద్ పాషా,ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్యక్షులు షేక్ హాజీ అలీ,డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్,చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ మాట్లాడుతూ...యువతి కి తండ్రీ చనిపోయారు,తల్లి పక్షవాతం తో బాధ పడుతున్నారు,ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి కి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోయిల రవి,పొలాడి శ్రీనివాసరావు,హస్సన్,మున్వర్,వంశీ,క్రిష్ణ,సోషల్,మీడియా కన్వీనర్ షఫీ ఖాన్,మొయిన్ ఫారూఖ్,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# తక్కువ కూలీ, ఎక్కువ పని

- వరినాట్లలో నాన్ లోకల్ హవా
- రైతులు, బాగా చూసుకుంటున్నారని వెల్లడి



**టీ మీడియా, జనవరి 21, నిజామాబాద్ :**
రాష్ట్రంలో వరిసాగు విస్తీర్ణం ఏటా పెరుగుతూ వస్తోంది. విస్తీర్ణం పెరుగుతున్న సమయంలోనే కూలీల కొరత అన్నదాతలను తీవ్రంగా వేధిస్తోంది. దీంతో రైతులు నాట్లు వేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వరి నాట్లు జోరందుకున్న వేళ ఇతర రాష్ట్రాల నుంచి మగ కూలీలను తీసుకొచ్చి నాట్లు వేయిస్తున్నారు. ఖర్చు తగ్గడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుందని రైతులు వలస కూలీల వైపే మొగ్గు చూపుతున్నారు.వలస కూలీలతో వరి నాట్లు : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో యాసంగి వరి నాట్లు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే కూలీల కొరత రైతులను వేధిస్తోంది. గ్రామాల్లో ఎంత తిరిగినా సరే సకాలంలో కూలీ మనుషులు దొరకట్లేదు. ఒకవేళ దొరికిన వారంతా పొలం దగ్గరికి వచ్చేదాకా నమ్మకం లేని పరిస్థితి. ఫలితంగా వరి నాట్లు ఆలస్యమైతే దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కూలీల కొరతతో విసిగి వేసారిన రైతులు గత నాలుగేళ్లుగా ఇతర రాష్ట్రాల నుంచి కూలిలను రప్పించి నాట్లు వేయిస్తున్నారు. బిహార్, యూపీ, జార?ండ్, అసోం, పశ్చిమబంగాల్ నుంచి వచ్చిన మగ కూలీలు తమదైన పని తీరుతో దూసుకెళ్తున్నారు. వలస కూలీల కష్టాన్ని మెచ్చిన కర్షకులు గుత్తాలెక్కన వారికే పనిని అప్పగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లో వలస కూలీలే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు నారు అందిస్తుండగా మిగిలిన వారు నాట్లు వేస్తున్నారు. ఒకేసారి 10 నుంచి 20 మంది మగ కూలీలు పొలంలోకి దిగి గంటన్నరలోపే ఎకరం పొలంలో నాటేసే పనిని పూర్తిచేస్తున్నారు. స్థానిక కూలీలు రోజంతే చేసే పనిని ఈ కూలీలు గంటల వ్యవధిలోనే ముగించేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఎకరాకు నాలుగు నుంచి ఐదువేల వరకు తీసుకుంటున్నారు. ఉదయం 6 గంటలకు వచ్చి రాత్రి చీకటిపడే వరకు పొలంలోనే ఉంటున్నారు. రోజుకు ఆరెకరాల నుంచి 8 ఎకరాలు పూర్తి చేస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇతర రాష్ట్రాల కూలీల వల్ల ఖర్చు తగ్గడంతో పాటు సకాలంలో నాట్లు పూర్తవుతున్నాయని చెబుతున్నారు.

**వలస కూలీలపై ఆసక్తి**
సాధారణంగా స్థానిక కూలీలు ఉదయం 10 గంటలకు నాట్లేయడం ప్రారంభించి సాయంత్రం 6 గంటలకే ఇంటికెళ్తారు. వీరికి రవాణా ఖర్చులు కూడా రైతులే చెల్లించాలి. అంతే కాకుండా నారు అందించే బాధ్యత కర్షకుల మీదే పెడుతున్నారు. దీంతో స్థానిక కూలీలకు ఎక్కువగా చెల్లించాల్సి వస్తోందని వలస కూలీలపై ఆసక్తి చూపుతున్నారు. అందుకే కొందరు మధ్యవర్తులు ఇతర రాష్ట్రాల కూలీలను తీసుకొచ్చి వారికి నివాసంతో పాటు భోజన వసతి కల్పిస్తున్నారు. మధ్యవర్తిగా ఉన్నందుకు కమిషన్‌తో పాటు ఇతర ఖర్చులు తీసుకుంటున్నారు. తమ రాష్ట్రంలో కంటే ఇక్కడే ఎక్కువ సంపాదిస్తున్నామని వలస కూలీలు అంటున్నారు. ఖర్చులు పోను నెలకు 30వేల వరకు మిగులుతున్నాయని చెబుతున్నారు. ఇక్కడి రైతులు, ప్రజలు తమను బాగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వరి నాట్లు జోరు అందుకున్నాయి. రైతులు వలస కూలీల వద్దకు వరస కడుతున్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- ఎస్పీ .ఆర్ గిరిధర్ రావుల




**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియ జేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఎంఎస్ భాష నాయక్ , అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎల్డిఎం సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియ జేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి ఉద్గం పోర్టల్ గురించి కూడా తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పీఎం ఎస్బివై , పిఎంజెజెబివై మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## రోడ్డు భద్రతలో కుటుంబం పాత్ర కీలకం : ఎస్పీ



**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉన్నాయి వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమే. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ రక్షణకు ముఖ్యమైనది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్ట్‌లు ఉపయోగించాలి. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించడం అవసరం. సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్‌కి నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పిల్లలకు నేర్పించాలి. భారత్‌లో ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ట్రాఫిక్ పోలీసులే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత సాధ్యం మవుతుందనీ అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. రోడ్లను సురక్షితంగా మార్చడానికి ప్రతి కుటుంబం కలిసి పనిచేయాలి. ముందుచూపు, జాగ్రత్తలు, క్రమశిక్షణతో రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చు. అన్నారు . ఈ కార్యక్రమంలో సాయుధళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన కేఆర్ఎంబీ సమావేశం

- కీలకమైన 29 అంశాలపై చర్చ
- హాజరైన తెలుగురాష్ట్రాల ఉన్నతాధికారులు




**టి మీడియా, జనవరి 21,హైదరాబాద్:**
జలసౌధ వేదికగా కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. కేఆర్?ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. మొత్తం 29 అంశాలతో కూడిన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణానదీ నీటి వాటాల పంపిణీ, బోర్డు నిర్వహణ, బడ్జెట్, రాష్ట్రాల నుంచి నిధులు, టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటు, బోర్డు కార్యాలయం తరలింపు, ప్రాజెక్టుల స్వాధీనం సహా ఇతర అంశాలపై ప్రధానంగా కీలక చర్చలు జరగాయి.

**నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వాహణ**
రెండు రాష్ట్రాల అభ్యంతరాలను ఈ సమావేశంలో అధికారులు చర్చించారు. ఈ మేరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సంబంధిత అంశాలను ప్రతిపాదించాయి. నాగార్జున సాగర్ డ్యాం నిర్వహణ, టెయిల్ పాండ్ లోని నాలుగు టీఎంసీల నీటి వినియోగం. శ్రీశైలం ప్లంజ్ పూల్?కు మరమ్మత్తులు, ఆర్డీఎస్ ఆధునీకరణ, జల విద్యుత్ ఉత్పత్తి, సాగర్ ఎడమ కాలువ నష్టాలు, క్రాస్ లెవెల్స్ తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

**అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు**
ప్రాజెక్టులను అనుమతుల్లేకుండా నిర్మిస్తున్నారంటూ రెండు రాష్ట్రాలు చేసిన ఫిర్యాదులు, అభ్యంతరాలపై కూడా చర్చలో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల, శ్రీశైలం కుడి కాలువ, ఆర్డీఎస్ కుడి కాలువ సహా ఇతర ప్రాజెక్టులపై తెలంగాణ అధికారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి, నారాయణపేట - కొడంగల్, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలతో పాటు కల్వకుర్తి సామర్థ్యం పెంపు సహా జల విద్యుత్ ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు అభ్యంతరాలను లేవనెత్తారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్? బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, బోర్డు సభ్య కార్యదర్శి రాయిపురే, మరో సభ్యుడు శంఖుహ ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు.

## నిర్మాత దిల్‌రాజు ఇంటిపై ఐటీ రైడ్స్

సోదాలు నిర్వహిస్తున్నారు.

**పలువురి ఇళ్లలో ఐటీ సోదాలు**
నిర్మాత దిల్ రాజు నివాసంలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి.ఆర్థిక లావాదేవీల వివరాలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. దిల్ రాజు భార్య సహాయంతో బ్యాంకు లాకర్లు తనిఖీ చేశారు. ఆదాయం, పన్నుకు సంబంధించిన వివరాలపై అధికారుల ఆరా తీస్తున్నారు. దిల్ రాజు కుమార్తె, సోదరుడు, వ్యాపార భాగస్వాముల ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నాయి. అలాగే నిర్మాతలకు ఫైనాన్స్ ఇచ్చే పలువురి ఇళ్లలోనూ అధికారులు ఐటీ సోదాలు చేస్తున్నారు.55 బృందాలతో ఐటీ సోదాలు : ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా ఏకంగా 55 ఐటీ బృందాలతో సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు కేసు నమోదు చేసిన ఐటీ అధికారులు ఇవాళ సోదాలు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాలు భారీ బడ్జెట్‌తో నిర్మించడం, వాటికి వస్తున్న రిటర్న్‌లు కూడా భారీగా ఉండటంతో వీరు చెల్లించిన ఆదాయపు పన్నుకు, వీరికి వస్తున్న రాబడులకు పొంతన లేకపోవడంతో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఐటీ వర్గాలు చెబుతున్నాయి.ఐటీ రిటర్న్?లో వీరు చూపించిన మొత్తానికి వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఈ చిత్రాల నిర్మాణాలకు అయిన ఖర్చులు, వస్తున్న ఆదాయాలు తరచూ మీడియాలో కూడా వస్తుండటంతో వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని, ఐటీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీలు ముగిసిన తరువాత ఈ ఐటీ బృందాలు స్వాధీనం చేసుకునే పత్రాలు, ఇతరత్ర పరిశీలన తర్వాతే ఐటీ ఎగవేత జరిగిందా? లేదా? అన్నది వెల్లడవుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

**బ్యాంక్ లాకర్స్‌ను తనిఖీ**
మరోవైపు నిర్మాత దిల్ రాజు సతీమణి వైగా రెడ్డిని ఐటీ అధికారులు కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించిన అనంతరం తిరిగి ఆమెను ఇంటికి తీసుకొచ్చారు. దిల్?రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నారు.బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఐటీ అధికారులు తనను తీసుకెళ్లినట్లుగా దిల్ రాజు భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే తనిఖీలు మాత్రమే. ఆదాయపు పన్ను శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్?ను ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు.




## లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా లేదు

- గ్రామ సభ నుంచి వెళ్లిపోయిన స్థానికులు

**టి మీడియా, జనవరి 21,డొంకేశ్వర్ :**
నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలోని గాదేపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను స్థానికులు బహిష్కరించారు. ఉదయం సభ ప్రారంభంకాగా ప్రభుత్వ అధికారులు వివిధ పథకాలకు లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదన్నారు. ఈ జాబితా మాకు ఆమోదయోగ్యంగా లేదని సభను బహిష్కరించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు : ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరిస్తున్నారు.గ్రేటర్‌లో కనిపించని వార్డు సభలు : జీహెచ్ఎంసీ పరిధిలో వార్డు సభల నిర్వహణ కనిపించడం లేదు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు మొదలు కాలేదు. లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారుల సర్వే ఇంకా పూర్తి చేయలేదు. గ్రేటర్ సర్వే పూర్తయ్యాక ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలకు పెట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**
మరోవైపు గ్రామసభల నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీచేశారు. కొత్త దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. గ్రామసభల్లో ప్రజలు కొత్త దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలన్నారు. కుటుంబ పెద్ద, ఇతర సభ్యుల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులను సైతం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇటీవల పురపాలికలు, నగరపాలక సంస్థల్లో విలీనమైన 156 పంచాయతీల్లోని కూలీలకు సైతం ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని సీఎస్ తెలిపారు. పక్కా ఇళు లేని దరఖాస్తుదారుల సమాచారాన్ని కలెక్టర్లకు పంపించామని వాటిని పరిశీలించాలని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం

- పార్టీకి సేవ చేసిన ఎంపిక చేయలేదని ఆవేదన



**టీ మీడియా, జనవరి 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోని పల్లె గ్రామ కాంగ్రెస్ కార్యకర్త బాజా శ్రీనివాసులుకు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రామసభ సందర్భంగా జాబితాలో తమ పేరు లేక పోవడంతో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేస్తు గ్రామంలో పూరి గుడిసెలో నివాసముంటూ జీవనం కొనసాగిస్తున్నానని తెలిపారు. అధికారులకు గ్రామంలో బిల్డింగ్ లు ఉన్నవారు కనిపించారు కానీ తము నివసిస్తున్న గుడిసె అధికారుల కంటికి కనిపించలేదా? అని గ్రామసభలో అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో తమ పార్టీ అధికారంలోకి రావడంతో తమకు ఉండటానికి కనీసం ఇందిరమ్మ ఇల్లు అయిన వస్తుందని వేయికళ్లతో ఎదురు చూశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ఈ మధ్య కాలంలో పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి గ్రామంలో ఇండ్లు ఉన్నవారికి, బిల్డింగ్ ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల లో ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా కాలం నుండి ఆడపిల్లలతో కలిసి పూరి గుడిసెలో నివసిస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తుంటే.ఇందిరమ్మ కమిటీల పేరుతో కొంతమంది దీనిని పక్కదారి పట్టిస్తున్నారని బాజా శ్రీనివాసులు అన్నారు. ఇప్పటికైనా అర్హులను గుర్తించి, గుడిసెలు ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే ఏవిధంగా కృషి చేయాలని కోరుకున్నారు.

## పిడి మీద చర్యలు తీసుకోవాలి



**టీ మీడియా, జనవరి 21, అన్నమయ్య:**
జిల్లాలోని అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు గత 2 నెలలుగా జీతాలు రానివ్వకుండా విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన పీడీ రమాదేవి మీద చర్యలు తీసుకోవాలని సీఐటీయూజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఏ రామానుజులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐసిడిఎస్ పిడి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి. పీడీ రమాదేవి తీరు అనుమానస్పదంగా, వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నదన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి వర్కర్లు ఎటువంటి తప్పులు లేకపోయినా రికార్డులు తీసుకెళ్లి ఆఫీస్ కు రమ్మనడం వెనుక అంతర్యం ఏమిటో తేల్చాలన్నారు. సాక్ష్యం సెంటర్ల కు వచ్చిన పది వేలు కూడా సకాలం లో ఇవ్వక పదే పదే ఆఫీస్ కు తిప్పుకున్నదని మండిపడ్డారు. వన్ స్టాఫ్ సెంటర్ లో ఉద్యోగులు సెలవు కావాలంటే ఏదో ఒకటి చెల్లించాలని అలా ఇవ్వని ఒక ఉద్యోగురాలకి షోకాజ్ నోటీస్ ఇచ్చిందనే ఆరోపణలు కూడా ప్రజానీకం చర్చించుకున్నట్లు తెలిపారు. గత నెల్లో ఇచ్చిన నోటిఫికేషన్ లో భారీ స్థాయి లో ముడుపులు అందాయనే అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రమోషన్ లకు అర్హత ఉన్నా పీడీ గారు నిభందనలు ఉల్లంగించి హెల్పర్లకు అన్యాయం చేసిందని రోస్టర్లు తారుమారు చేశారని జీ ఓ ఉన్నా ట్రాన్స్ఫర్ చేయలేదని తెలిపారు అనేక అవకతవకలతో వచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి రీ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. చాలి చాలని వేతనాల్తో బ్రతికే అంగన్వాడీ లకు జీతాలు బిల్లులు పెట్టకుండా తీవ్ర నిర్లక్ష్య%శీ% తో కక్ష్యపూరితంగా సంక్రాంతి పండగ చేసుకోనివ్వకుండా పస్తులు పెట్టిన పీడీ రమాదేవి ని విచారించి జీతాలు బిల్లులు తో పాటు రీ నోటిఫికేషన్ ఇచ్చేంతవరకు జిల్లా దాటనివ్వకుండా రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వకుండా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు ఆదేశాలివ్వాలని కోరారు.లేని పక్షం లో వర్కర్ల కు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చే పడతామని హెచ్చరించారు

# శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నిర్వాకం

## ఫీజు కట్టలేదని అర్ధరాత్రి విద్యార్థి గెంటివేత



**టి మీడియా, జనవరి 21,కంకిపాడు:**
ఫీజులపై ఉన్న ధ్యాస విద్యార్థుల భవితవ్యం లేదనే విషయం మరోమారు నిరూపించుకుంది శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ. తాజాగా ఓ విద్యార్థి సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి కాలేజీలో చేరేందుకు తండ్రితోపాటు వస్తే.. ఫీజు చెల్లించలేదని నిర్ధాక్షిణ్యంగా బయటకు గెంటివేసి గేట్లు వేశారు. దీంతో అర్ధరాత్రి వరకు చలిలోనే విద్యార్థి, అతడి తండ్రి కాలేజీ గేటు వద్ద పడిగాపులు కాశారు. ఫీజు కట్టలేదని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ యాజమన్యం విద్యార్థి పట్ల అమానుషంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి కళాశాల నుంచి బయటకు నెట్టివేశారు. దీంతో చలిలో వణుకుతూ రాత్రంతా విద్యార్థి గేటు వద్దనే పడిగాపులు కాశాడు. దీనిపై మీడియాకు సమాచారం అందడంతో అప్రమత్తమైన కళాశాల యాజమాన్యం విద్యార్థిని కళాశాలలోకి అనుమతించింది. ఈ దారుణ ఘటన విజయవాడ సమీపంలోని గోసాల శ్రీచైతన్య కళాశాలలో చోటు చేసుకుంది. బాధిత విద్యార్థి తెలిపిన కథనం ప్రకారం..హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆబోతు టార్జాన్ కుమారుడు గౌతమ్.. విజయవాడ సమీపంలోని గోసాలలో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. ఈ నెలలో సంక్రాంతి సెలవులకి ఇంటికి వెళ్లిన గౌతమ్ ఆదివారం రాత్రి తన తండ్రితో కలసి కళాశాలకు తిరిగి వచ్చాడు. అయితే కళాశాల యాజమన్యం మాత్రం ఫీజు చెల్లిస్తేనే లోనికి అనుమతిస్తామని తెగేసి చెప్పింది. దీంతో గౌతమ్ తండ్రి టార్జాన్ తన వద్ద ఉన్న రూ.20 వేలు నగదును ఫీజు కింద చెల్లించాడు. మిగిలిన రూ.50 వేలు కూడా చెల్లించేందుకు కొంత సమయం ఇవ్వాలని కళాశాల సిబ్బందిని బతిమలాడారు. అందుకు ససేమిరా అన్న యాజమాన్యం విద్యార్థిని కళాశాల నుంచి బయటకు పంపించేసి, గేట్లు మూసి వేసింది. దీంతో విద్యార్థి గౌతమ్, అతని తండ్రి టార్జాన్ నిరసనగా అర్ధరాత్రి కాలేజీ గేటు వద్దే కుర్చుని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై విద్యార్థి తండ్రి టార్జాన్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. వచ్చే ఏప్రిల్ నెలలో పరీక్షలు ఉన్నాయని, ఆ లోపు ఫీజు చెల్లిస్తానని చెప్పినా యాజమాన్యం అంగీకరించలేదని, నిర్ధాక్షిణ్యంగా తమ కుమారుడిని బయటకు నెట్టివేశారని చెప్పి వాపోయారు. పోలీసులతోపాటు మీడియా కూడా కళాశాలకు వద్దకు చేరుకుని ఆరా తీయడంతో.. వెంటనే అప్రమత్తమైన శ్రీచైతన్య కాలేజీ యాజమన్యం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. విద్యార్థి, అతని తండ్రితో మాట్లాడి.. విద్యార్థిని కళాశాలలోకి అనుమతించింది. ఫీజులు గుంజడంపైనే ద్యాస పెట్టిన శ్రీచైతన్య కాలేజీ తీరును ప్రతి ఒక్కరూ తప్పుబడుతున్నారు.

## వెంకటాపురం గ్రామసభ రభస

### గ్రామసభలో వాగ్వాదానికి దిగిన రైతులు, గ్రామస్తులు





**టీ మీడియా, జనవరి 21, ముదిగొండ :-**
మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో పెద్దఎత్తున రభస చోటుచేసుకుంది. రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసా, పథకాలపై ఏర్పాటు చేసిన గ్రామ సభ కాస్త రసాభాసగా మారిన సంఘటన వెంకటాపురంలో గ్రామంలో మంగళవారం జరిగింది. మాజీ సర్పంచ్ బంక వెంకటేశ్వర్లు, గ్రామ సర్వేలు తేడా జరిగిందని, అర్హులైన వారికి పథకాలు అందలేదని ప్రశ్నించారు. దీంతో మండల పరిషత్ సమావేశానికి వెళ్లాల్సి ఉందంటూ అధికారులు గ్రామసభను అర్ధాంతరంగా ముగించారు. కొందరు నాయకులు, స్థానికులు సమావేశం రసాభాసగా మారి వాదోపవాదాలకు దారితీసింది. దీంతో ఇరువర్గాలు శాంతించి అధికారులు గ్రామ సభను ముగించి మండల పరిషత్ సమావేశానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత ఎలిజిబెత్, ఎంపీడీవో స్వామి, స్పెషల్ ఆఫీసర్, ఎండిఓ వాల్మీకి, పంచాయతి కార్యదర్శి, మాజీ సర్పంచి బంక వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, నాయకులు షేక్ లాలు, కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థానికులు పాల్గొన్నారు.